www.siddipetpower.com


# సిద్దిపేట పవర్

SIDDIPET POWER
TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి: 01 | సంచిక: 29 | హైదరాబాద్ | శుక్రవారం | 18-04-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## మళ్లీ పెరగనున్న మద్యం ధరలు..?



**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

మందుబాబులకు షాకింగ్ న్యూస్..త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. చీప్ లిక్కర్ మినహాయించి.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్ బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు సమాచారం. ప్రతి లిక్కర్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

రెండు, మూడు విధానాల్లో లిక్కర్ ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. ఏయే విధానం ద్వారా ఎంత ఆదాయం ప్రభుత్వానికి పెరుగుతుందో కూడా ఆ నివేదికల్లో వెల్లడిస్తారు. అధికారులతో సమీక్షించిన తర్వాత మరింత లోతైన అధ్యయనం చేసి ధరలు పెంపుపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు రాబడి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది.



## ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

### నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ప్రభుత్వాన్ని కూల్చాసిన ఖర్మ మాకు లేదు

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే పడగొడతారు
### 20 ఏళ్ల వరకు కాంగ్రెస్ కు ఓటు వేయరు

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని.. బంగ్లా తరహాలో జనమే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని పడగొడతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో మంది నియంతలకు ప్రజలు గుణపాఠం చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని.. అలా అయితేనే మళ్లీ 20 ఏళ్ల వరకు ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరని ఎద్దేవా చేశారు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలని.. సీఎం ఆర్థిక దోపిడీ, పర్యావరణ విధ్వంసంపై సిట్టింగ్ జడ్జి లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మరొకరు సీఎం స్థానంలో ఉంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో రాజీనామా చేసేవారని.. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా జనంలోకి వెళ్లాలని సవాల్ విసిరారు.






## కేసీఆర్ కృషితోనే బంజారాల బతుకులు మారినయ్

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కృషితోనే తెలంగాణలో బంజారాల బతుకులు మారాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అఖిల భారత బంజారాల ఆధ్యాత్మిక గురువు, పౌరాదేవీ పీఠాధిపతి చంద్రశేఖర్ మహారాజ్ బుధవారం ఎమ్మెల్సీ కవిత నివాసానికి వచ్చారు. ఆయనకు ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఆయనను సన్మానించి.. ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు చంద్రశేఖర్ మహారాజ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఆశీర్వాదం తీసుకోవడం సంతోషంగా ఉందని, వారి ఆశీర్వాదాలు తెలంగాణ రాష్ట్రంపై ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని బంజారాల ఆశీస్సులు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై ఉన్నాయని తెలిపారు.

బంజారాల అభివృద్ధికి సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. బంజారా బిడ్డల పిల్లలకు విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి కేసీఆర్ ఎన్నో చర్యలు తీసుకున్నారని వివరించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం సహకరించుకున్నా ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి కేసీఆర్ చరిత్ర సృష్టించారని స్పష్టం చేశారు. బంజారాలకు ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించామని, 3వేలకుపై తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే చంద్రవతి, హరిప్రియ నాయక్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాల్యా నాయక్, రాంబల్ నాయక్, రామచంద్ర నాయక్, రూప్ సింగ్, పలువురు బంజారా కులపెద్దలు పాల్గొన్నారు.

## మోసం చేయడమే కాంగ్రెస్ నైజం



- లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలి
- రేవంత్ పై ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శలు

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ మోసం చేసిందని బీఆర్ఎస్ నేత డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. ఆనాడు ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడానికి.. విద్యార్థులను, ఉద్యోగులను, రాష్ట్ర ప్రజలందరినీ కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. ఇక నేడు కాంట్రాక్ట్, గెస్ట్, లెక్చరర్స్, ప్రొఫెసర్లకు ఇచ్చిన హామీ నెరవేర్చకుండా వారిని కూడా మోసం చేసిందని ధ్వజమెత్తారు. వెంటనే యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు క్రమబద్ధీకరించి.. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## దేశమంతా వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దోచుకుంటున్నారు..

### తెలంగాణలో వక్ఫ్ ఆదాయం ఎక్కడికి పోతుంది అక్బరుద్దీన్, రేవంత్ రెడ్డి చెప్పాలి
### వక్ఫ్ ఆదాయం అసదుద్దీన్ అక్బరుద్దీన్ చెంచాలకు ఉపయోగపడుతుంది,

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వక్ఫ్ చట్టంపై వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ కి బీజేపీ జాతీయ సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణలో వక్ఫ్ ఆదాయం ఎక్కడికి పోతుంది అక్బరుద్దీన్ రేవంత్ రెడ్డి చెప్పాలి.. వక్ఫ్ ఆదాయం అసదుద్దీన్ అక్బరుద్దీన్ చెంచాలకు ఉపయోగపడుతుంది, తప్ప సామాన్యులకు ఉపయోగ పడడం లేదు.. వక్ఫ్ ఆదాయం బినామీల ద్వారా దారుస్సలంకి వెళ్తుంది..

దేశమంతా వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దోచుకుంటున్నారు.. వక్ఫ్ బోర్డు ఆదాయంపై ఇప్పటి వరకు ఆడిట్ జరగలేదు.. వక్ఫ్ బోర్డు దగ్గర ఎంత భూమి ఉందో చెప్పరు.. డాక్యుమెంట్ లు వాళ్ళ నాయకుల ఇళ్ళల్లో ఉంటాయి.. కొత్త చట్టం వల్ల రెగ్యులర్ గా ఆడిట్ జరుగుతుంది.. భూముల వివరాలు మొత్తం డిజిటలైజ్ చేస్తాం.. మీకు దమ్ము ధైర్యం ఉంటే అసదుద్దీన్ ఓవైసీ ఎంత మంది పేదలకు న్యాయం చేశారో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు చెప్పాలి" అని సవాల్ విసిరారు.






## కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడు.

- కేటీఆర్ వ్యాఖ్యలపై బీర్ల అయిలయ్య ఆగ్రహం
- ధరణి స్కాం డబ్బులతో ఎమ్మెల్యేలను కొనాలన్నది కేటీఆర్ ఉద్దేశం
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు ప్రజలు ఊరించరు : బీర్ల ఐలయ్య



**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:** ప్రజా ప్రభుత్వం పైన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ బీర అయిలయ్య విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని, కేటీఆర్ వెకిలి చేష్టలతో కాళ్లలో కట్టెలు పెట్టినట్లు మాట్లాడుతున్నాడని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. లేకుంటే నాలుక కోస్తామని, అవినీతి డబ్బుతో పెట్టిన పింకీ మీడియా తో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నాడని, ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని, రియల్టర్లు, బ్రోకర్లు, భూ స్కాం లు చేసిన వారు చందాలు ఇస్తున్నరని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనమని చందాలు ఇస్తున్నారని మాట్లాడుతున్నాడని, మీ లాగా సంతలో పశువుల్లా మా ఎమ్మెల్యేలు అమ్ముడుపోరు.. ప్రజలు ఎన్నుకున్న నిఖార్సైన ఎమ్మెల్యేలు అని ఆయన వ్యాఖ్యానించారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడు పోవడానికి సిద్ధంగా లేరని, నీ నాయకత్వం నచ్చకనే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీకి వచ్చారన్నారు.

ధరణితో భూములను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొనాలని కేటీఆర్ చూస్తున్నాడని ఆయన మండిపడ్డారు. కేటీఆర్..నీ అయ్య జేజమ్మ దిగివచ్చినా పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది...రాసి పెట్టుకో అని, అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టారు.. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిన సిగ్గు రాలేదన్నారు బీర్ల ఐలయ్య. చిల్లర మల్లర రాజకీయాల్లో చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరగనివ్వరని, పేదలకు సన్నబియ్యం ఇస్తు పేదోడి బువ్వ పెడుతుంటే ఓర్వలేక ప్రభుత్వాన్ని పడగొడతామని నీచాతి నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి గురించి మరోసారి మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు రాళ్లతో కొడతారు..జాగ్రత్త అని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు.

## గాంధీ కుటుంబం మీద అవినీతి ముద్ర వేయాలని కుట్ర జరుగుతోంది



**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ధర్నాలో పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్ సహా అనేకమంది కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తీసుకొచ్చిన కుల గణన అజెండా మోడికి గుదిబండలా మారింది. అందుకే గాంధీ కుటుంబంపై కుట్రలు చేస్తున్నాడు. సొంత పార్టీ పత్రికకు కాంగ్రెస్ అప్పు ఇచ్చిందంటే అది మనమే మన సంస్థకు డబ్బులు ఇచ్చినట్టే. ఇందులో మనీ లాండరింగ్ ఎక్కడ ఉందో మాకు అర్థం కావడం లేదని అన్నారు. గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా అణచివేయాలనే కుట్రగా ఈ కేసులను వాడుతున్నారని ఆరోపించారు.

అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ED ఛార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పేర్లు చేర్చడంలో మోడీ భయం స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ప్రభుత్వం ఏర్పరచుకున్న మోడీ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని భయపడుతున్నాడని, అందుకే గాంధీ కుటుంబంపై అవినీతి ముద్ర వేయాలని చూస్తున్నారని విమర్శించారు.ఇక మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు మోడీ దిగుతున్నాడని అన్నారు. చట్టం అంటే రాజ్యాంగాన్ని గౌరవించడం. బీజేపీ లీడర్ కిషన్ రెడ్డి మాకు చట్టం గురించి ఉపదేశించాల్సిన అవసరం లేదని అన్నారు. విచారణను ఎవరూ అడ్డుకోవడం లేదని, మేము మీ పార్టీ లాగా మూర్ఖులు కాదని మరిచిపోవద్దు అన్నారు. ఈ ధర్నా కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. మోదీ ప్రభుత్వంపై విమర్శలతోపాటు, గాంధీ కుటుంబానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు తమ గొంతు ఎత్తారు.

## తెలంగాణ సచివాలయం వద్ద ఉద్రిక్తత

- జీవో 21ని సవరించాలని డిమాండ్
- పోలీసులకు, లెక్చరర్లకు మధ్య తోపులాట

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21ని సవరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అధ్యాపకులంతా సచివాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, పార్ట్‌టైం లెక్చరర్లకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో 900 మంది పార్ట్‌టైం అధ్యాపకులు ఉన్నారని, జీవో 21 ప్రకారం రెగ్యులర్ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తే తమ ఉద్యోగాలు పోతాయని వాపోయారు. తమ కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.



# డ్రైవర్ అప్రమత్తతోనే ప్రమాదాల నివారణ

- ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్
- రహదారి హిప్నాసిస్ పై అవగాహన

**సిద్దిపేట పవర్, ఏప్రిల్ 17 :** రోడ్డు ప్రమాదాల నివారణ డ్రైవర్ల బాధ్యత అని ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ అన్నారు. గురువారం డ్రైవర్లకు రహదారి హిపనోస్ పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ లాంగ్ జర్నీ వెళ్లే డ్రైవర్లు ప్రతి 2.5 గంటలకు వాహనాన్ని ఆపి, 56 నిమిషాలు నడవడం, టీ లేదా కాఫీ తాగడం అవసరమని సూచించారు. రహదారి హిప్నాసిస్ అనేది చాలా మంది డ్రైవర్లకు తెలియని శారీరక, మానసిక స్థితి అన్నారు. డ్రైవింగ్ ప్రారంభించిన 2.5 గంటల తర్వాత రహదారి హిప్నాసిస్ ప్రారంభమవుతుందని, హిప్నటైజ్ అయిన డ్రైవర్‌కు కళ్ళు తెరిచి ఉన్నా, మెదడు దృష్టిలోకి వచ్చే దృశ్యాలను రికార్డ్ చేయదన్నారు. ఈ హిప్నాసిస్ వలన, ముందున్న వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టే ప్రమాదం ఎక్కువగా అవకాశం ఉంటుందన్నారు. ఇది ప్రధానమైన ప్రమాదకరమైన పరిణామని తెలిపారు. రహదారి హిప్నాసిస్ ఉన్న డ్రైవర్ మరో వాహనాన్ని ఢీకొన్న క్షణానికి ముందు గడిచిన 15 నిమిషాల్లో ఏమీ గుర్తుపట్టలేదని, అతను తన వాహన వేగం, లేదా ముందున్న వాహనం వేగాన్ని గ్రహించలేదని తెలిపారు. ప్రమాద సమయంలో వాహనం ఢీకొట్టే వేగం సాధారణంగా 140 కి.మీ. కంటే ఎక్కువగా ఉంటుందన్నారు. దీనిని నివారించాలంటే, ప్రతి 2.5 గంటలకు వాహనాన్ని ఆపి, 56 నిమిషాలు నడవడం, టీ లేదా కాఫీ తాగడం చేయాలని డ్రైవర్లకు సూచించారు. డ్రైవింగ్ సమయంలో చుట్టుపక్కల వాహనాలు, ప్రదేశాలు గమనించాలని, గత 15 నిమిషాల నుంచి ఏమీ గుర్తులేకపోతే, అది ప్రమాద సంకేతం సూచించారు. డ్రైవర్లు మృత్యుప్రాంతంలోకి ప్రవేశిస్తున్నారని అర్థమన్నారు. రహదారి హిప్నాసిస్ ఎక్కువగా రాత్రిపూట జరుగుతుందని, ప్రయాణీకులు నిద్రలో ఉండగా, డ్రైవర్‌కు నిద్ర వత్తిడి ఎక్కువగా ఉంటుందని, అందువల్ల డ్రైవర్ తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. కళ్లు తెరిచినా, మనసు మూసుకుపోతే ప్రమాదాలు చోటు చేసుకుంటాయని అందుకే డ్రైవర్లు నిరంతరం డ్రైవింగ్ పై దృష్టి పెట్టాలని, అలసినట్టు అనిపిస్తే విశ్రాంతి తీసుకోవాలని ఏసీపీ సూచించారు.




## ఎంపీయుపిఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వన్ పాఠశాలలో
# అడ్మిషన్ కరపత్రం ఆవిష్కరించిన ఎంఈఓ కృష్ణ

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజవర్గ ప్రతినిధి ఏప్రిల్ :17** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ పల్లెపహాడ్ లో ఎంపీయుపిఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వన్ పాఠశాలలో 20252026 నూతన విద్యా సంవత్సరం అడ్మిషన్ల కొరకు పాఠశాల యొక్క కరపత్రాన్ని ఆవిష్కరించిన గజ్వేల్ మండల ఎంఈఓ వై.కృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని ప్రైవేట్ స్కూల్లో లేని విద్య ప్రభుత్వ పాఠశాలలో అందివ్వడం జరుగుతుందని ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన టీచర్స్ చేత విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలు, క్రీడలు, విలువలు, సామాజిక స్పృహ వంటి అనేక విషయలపై అవగాహన కూడా కల్పిస్తారు అని అన్నారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందివ్వడం జరుగుతుంది అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ గురువారం నుండి ముంపు గ్రామాలలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వ పాఠశాలలో ఎల్ కే జీ నుండి 7 తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందించడం జరుగుతుంది. పాఠశాలలో ఉన్న వసతులు గురించి తల్లిదండ్రులకు వివరించి పిల్లలకు మంచి విద్య మంచి భవిష్యత్ అందించాలంటే ప్రభుత్వ పాఠశాలలకే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభకు దండులా కదలి రావాలి

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి పిలుపు
- జగ్దేవపూర్ మండలంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశం

**సిద్దిపేట పవర్ జగ్దేవపూర్:** బిఆర్ఎస్ ఇరవై ఐదు ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న జరిగే సభకు గులాబీ శ్రేణులు దండులా కదిలి రావాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం జగదేవపూర్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని కేశిరెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలలో వ్యతిరేకత వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ అస్తులు ప్రజలవి అని కాంగ్రెస్ పార్టీ సొత్తు కాదని, తెలంగాణ అస్తులను దోసేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. మహిళలకు తులం బంగారం, స్కూటీలు అందించకుండా మభ్య పెడుతున్నారని ఆరోపించారు. మళ్లీ బిఆర్ఎస్ కు మంచి రోజులు రాబోతున్నాయని కార్యకర్తలు అధైర్యపడొద్దని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలో గెలిచే వారికే టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను, వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకపోవాల్సిన అవసరం బిఆర్ఎస్ కార్యకర్త లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ లు ఉపేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు నరేష్, చంద్రశేఖర్, యాదగిరి, కవిత, రాజు, దర్గయ్య, కిరణ్ గౌడ్, యాదవరెడ్డి, ఏక్బాల్, నాగరాజు, నాయకులు దుర్గారెడ్డి, బాలకిషన్, యశ్వంత్ రెడ్డి, జయమ్మ, వెంకటయ్య, ఎల్లయ్య, కనకయ్య, మహేష్, బాబు, బాలకిసాన్, రాజు, ఐలయ్య, మహేష్, హరి, లింగం, బాపురెడ్డి, ఐలం తదితరులు పాల్గొన్నారు.



# దళిత రత్న అవార్డు గ్రహీత

**లింగంపల్లి శ్రీనివాస్ ని సన్మానించిన విజయ్**

**సిద్దిపేట పవర్ కొండపాక ఏప్రిల్ 17:** కొండపాక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయ్ కుమార్ దళిత రత్న అవార్డు గ్రహీత లింగంపల్లి శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన జయంతోత్సవాల కార్యక్రమంలో భాగంగా.. రవీంద్ర భారతి హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో గత 24 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం కోసం సుదీర్ఘ కాలం పాటు ఉద్యమంలో పాల్గొన్న, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి జాతీయ నేత లింగంపల్లి శ్రీనివాస్ ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి దళిత రత్న ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమాతరి బాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పుట్ల యేసు, కన్వీనర్ పుట్ల ప్రసాద్, పొన్నాల రాజేష్, కన్వీనర్ ముత్యాలు యాదగిరి, సామ్రాట్ ప్రకాష్ మాదిగ ఎంఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, పిన్నింటి శ్రీహరి ఎమ్మెస్పి సీనియర్ నాయకులు, లింగంపల్లి రాకేష్ ఎమ్మెస్పార్ జిల్లా కోకన్వీనర్, బొడ్డు బాలరాజు, కొమ్ము భాను తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి ...
## కాంగ్రెస్ పార్టీ నాయకులు సెండేబోయిన తిరుపతి యాదవ్

**సిద్దిపేట పవర్ ఏప్రిల్ 17 నంగునూరు** మండలం వెంకటాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సండెబోయిన తిరుపతి యాదవ్ పిఎస్సిఎస్సి చైర్మన్ మహిపాల్ రెడ్డి ప్రారంభించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సందబోయిన తిరుపతి మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే వడ్లను విక్రయించుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొంది సన్న వడ్లకు 500 బోనస్ ను కూడా రైతుల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి వార్డు సభ్యులు రైతులు ఓరుగంటి బాలరాజు కరుణాకర్ యాదయ్య కిషన్ బాబు సంజీవరెడ్డి రాజ య్య వెంకటరెడ్డి ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# మొన్న హస్తం.. ఇవాళ కారు..!

**ఇష్టారీతిన పార్టీలు మారుతున్న నేతలు**

**సిద్దిపేట పవర్ జగ్దేవపూర్:** జగదేవపూర్ మండలం దవలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపసర్పంచ్ భాస్కర్, సీనియర్ నాయకులు దేవేందర్ ఇటీవల డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా గురువారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో మళ్లీ తిరిగి తమ సొంత గూడు అయిన బిఆర్ఎస్ లో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాకముందే పార్టీల నేతలు ఫిరాయింపులు చేస్తున్నారు. ఇందులో భాగంగానే దౌలాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నేతలు వారం రోజుల క్రితం కాంగ్రెస్ లో చేరి తిరిగి మళ్లీ టిఆర్ఎస్ లో చేరారు. వారికి ఏఎంసి వైస్ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది ఏళ్లుగా బిఆర్ఎస్ లో ఉండి పార్టీ బలోపేతానికి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని తెలిపారు. మళ్ళీ సొంత గూడుకు చేరడం సంతోషంగా ఉందని చెప్పారు.



# ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే

- ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుతాం
- భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం!
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు

**సిద్దిపేట పవర్, కోదాడ:** పోయింది అధికారం మాత్రమే.. తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే అని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో మాజీ ఎంపీపీ చింత కవితా రాధారెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కోసం నిర్వహించిన సన్నాహక సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభకు కోదాడ నియోజకవర్గం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసోళ్లా గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి అని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చె అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం..భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్, బ్రహ్మం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, అప్పారావు, వెంకట్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల వద్ద నే ధాన్యాన్ని విక్రయించుకోవాలి పిఎసిఎస్సి చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి

**సిద్దిపేట పవర్ నంగునూరు ఏప్రిల్ 17** ఈరోజు పి.ఎ.సి.ఎస్ పాలమాకుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎల్లంకి మహిపాల్ రెడ్డి మగ్దుంపూర్, అప్పలాయచెరువు, నర్మెట ,వెంకటాపూర్, తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి వెల్కటూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎల్లంకి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తొందరపడి దళారులకు వడ్లను అమ్ముకోకూడదని, వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో అమ్ముకొని మద్దతు ధర క్వింటాలుకు రూ.2320/- పొందాలని కోరారు ధాన్యం సెంటర్ నిర్వాహకులు, సంబంధిత అధికారులతో సెంటర్లకు కేటాయించిన మిల్లు యాజమాన్యం తో మాట్లాడుతూ కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. రైతులు కోసిన ధాన్యాన్ని కాలవద్దని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ధాన్యం కొనుగోలు చేసుకోవాలని కోరారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో AEO లు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, సంఘ డైరెక్టర్లు బొల్లు శ్రీశైలం, పాకాల ఎల్లవ్వ, వేల్పుల తిరుపతి, ఒగులం తిరుపతిరెడ్డి మాజీ సర్పంచులు, ఎం.పీ.టీ.సీ లు రైతులు హమాలీలు పాల్గొన్నారు.



# అదుపుతప్పి లారీ బోల్తా

**సిద్దిపేట పవర్ బచ్చన్నపేట ఏప్రిల్ 10:**

జనగామ సిద్దిపేట రహదారి బచ్చన్నపేట మండలంని అలింపూర్ గ్రామంలో మామిడికాయల లోడ్డు తో వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఈ ఘటన గురువారం మబ్బులో చోటు చేసుకుంది. మామిడికాయలతో లోడుతో వెళ్తున్న లారీ అలింపూర్ వచ్చేసరికి అదుపుతప్పి బోల్తా కొట్టింది. మామిడికాయలు మొత్తం కింద పడ్డాయి.ఈ మూలమలుపు వద్ద సరిఅయినా సూచిక బోర్డులు లేకపోవడం తో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివరించాలని ప్రజలు కోరుతున్నారు



## మగ్దుంపూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి
# బీఆర్ఎస్ నాయకుల శంకుస్థాపన

**సిద్దిపేట పవర్ నంగునూరు ఏప్రిల్ 17 నంగునూర్** మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు పనులను ప్రారంభించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా నిధులను మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయించారు. ఈరోజు సీసీ రోడ్డు పనులను మండల టిఆర్ఎస్ నాయకులు పనులను ప్రారంభించి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మగ్గంపూర్ గ్రామంలో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు మాజీ మంత్రి సహకారంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశారని అన్నారు కార్యక్రమంలో,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్,నంగునూర్ ప్యాక్స్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్ సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మయోజు చక్రపాణి,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అచ్చిన మల్లయ్య,పార్టీ నాయకులు బట్ట బాల్ రత్నం,కడారి ప్రభాకర్ రెడ్డి, పలారపు శ్రీనివాస్ రెడ్డి,జాప రాములు,తాటికొండ రాజు,బట్ట యాదయ్య,పేర్న సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి తో త్వరిత గతిన సమస్యలు పరిష్కారం

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట పవర్ ఏప్రిల్ 17 : భూ సమస్యల పరిష్కారం దిశగా ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. అంతకుముందు భూభారతి చట్టం ప్రాధాన్యతను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహమ్మద్ హామీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ, భూ సమస్యలను పరిష్కరించేలా భూభారతి లాంటి చారిత్రాత్మక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని, భూభారతి చట్టం గురించి సంపూర్ణ అవగాహనను ప్రజలకు కల్పించే దిశగా ఇదే తరహా అవగాహన సదస్సులను ఏప్రిల్ 17 నుంచి 30 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో భూమి విషయంలో తహసీల్దార్ లేదా ఆర్డిఓ వద్ద తీసుకున్న నిర్ణయం సరైంది కాదని భావించిన పక్షంలో నేరుగా అప్పిలు చేసుకునే అవకాశం లేకపోగా సివిల్ కోర్టుకు ఆశ్రయించాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు తహసీల్దార్ వద్ద మ్యుటేషన్ పై అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని 7 రోజుల లోగా దరఖాస్తు చేసినట్లయితే, అక్కడే వారు నోటీసు జారీ చేసి పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. మ్యుటేషన్ జరిగిపోయిన పక్షంలో




ఆర్డిఓ వద్దకు వెళ్లవచ్చని దానిపై కూడా అభ్యంతరాలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ వద్దకు అక్కడ నిర్ణయంపై కూడా అభ్యంతరం ఉన్నట్లయితే ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని అన్నారు. నోటీసు స్థితిని బట్టి 7 నుంచి 90 రోజుల్లోగా పరిష్కరించడం జరుగుతుందని. ఈనామ్, సీలింగ్, భూదాన్ వక్ఫ్ చట్టాలను, ల్యాండ్ పర్చేస్ స్కీంలను భూభారతి లో పొందుపరచడం జరిగిందని, సాదాబైనామా గురించి సెక్షన్ 6 లో స్పష్టంగా వివరించిందని, 12 సంవత్సరాల వరకు పొజిషన్ లో ఉన్నట్లయితే దానిపై చర్యలు తీసుకోవడానికి ఆర్డిఓ నిర్ణయాధికారిగా ఉంటారన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, ప్రతి భూమికి జియో భూధార్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని, అదే విధంగా ప్రతి గ్రామంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రికార్డులను కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు




కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, ఇతర ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.









## ఉమ్మడి సేవా నిబంధనలు రూపొందించండి మల్క కొమురయ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ




The Hon'ble Minister of Education,
Government of India,
New Delhi.

Lr.No.MLC/TK/25-26/004, Dated:15.04.2025

Respected Sir,

Sub: Submission of Representation for Resolving Long-Pending Issues of Teachers in Telangana State — Reg.

******

I am pleased to convey that the teaching fraternity of Telangana has extended its wholehearted support to the Bharatiya Janata Party and has reposed immense faith in the dynamic and visionary leadership of our Hon'ble Prime Minister, Shri Narendra Modi ji. It is with great pride and humility that I inform you of my election as a Member of the Legislative Council, representing the Teachers' Constituency of Karimnagar, Adilabad, Nizamabad, and Medak districts — with an overwhelming and historic majority, unprecedented in the history of Telangana.

I take this opportunity to assure you that I shall work with utmost sincerity and dedication to uphold the trust placed in me by the Bharatiya Janata Party and to safeguard the interests and welfare of the teaching community.

At this juncture, I earnestly seek your kind intervention and special attention in resolving two significant and long-pending issues concerning the teachers of Telangana:

1. Unification of Service Rules for Teachers in the School Education Department, Telangana:

It is respectfully submitted that necessary measures be initiated to unify the service conditions of all teachers working under the School Education Department in the State of Telangana, in accordance with the provisions of the Presidential Order, 2018, and to formulate comprehensive and uniform service rules ensuring clarity, fairness, and consistency in appointments, promotions, and other service matters.

2. Grant of Legislative Council Voting Rights to Primary and Upper Primary Teachers:

I humbly appeal for appropriate amendments to the existing law to ensure that teachers working in primary and upper primary schools in Telangana are rightfully granted the opportunity to exercise their franchise in the Legislative Council elections.

I sincerely request your esteemed office to consider these long-standing demands with


**కేంద్ర విద్యా శాఖ మంత్రికి వినతి పత్రం పంపిన ఎమ్మెల్సీ - ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ శాసనమండలి ఓటు హక్కు కల్పించాలి**

సిద్దిపేట పవర్ నంగునూరు, ఏప్రిల్ 17: తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ఉమ్మడి సేవా నిబంధనలను రూపొందించి అమలు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య కోరారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు బుధవారం న్యూఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఉమ్మడి సర్వీసు నిబంధనల కోసం చూస్తున్నారని తెలిపారు. సర్వీస్ నిబంధనలు లేకపోవడం వలన చాలామంది అర్హులైన ఉపాధ్యాయులు పదోన్నతులు లేక ఒకే ఉద్యోగ విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ నిబంధనలను రూపొందించి అమలు చేయాలని కోరారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నత విద్యలు చదివి పదోన్నతులు రాక ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సమానమైన విద్యార్హతలు కలిగి ఉన్నారని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల విశ్వాసంతో ఉన్నారని, దీనివల్లనే గత ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారని గుర్తు చేశారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

- న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- న్యాయవాదిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

సిద్దిపేట పవర్, కోదాడ: సూర్యాపేటలో న్యాయవాది కిషోర్ పై జరిగిన దాడిని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని న్యాయవాదిపై దాడి చేసిన సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, పాలేటి నాగేశ్వరరావు, అక్కిరాజు యశ్వంత్, షేక్ కరిముల్లా, హుస్సేన్, ధనలక్ష్మి, మురళి, నయీమ్, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.






## వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన

సిద్దిపేట ఏప్రిల్ 17

తంజీమ్‌ఉల్‌మసాజిద్ సిద్దిపేట అధ్యక్షుడు శ్రీ అయేజాజ్ హఫీజ్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 18న శుక్రవారం ప్రార్థనల తర్వాత 2:30 pm మసీదు ఫిర్దౌస్ సాజిద్‌పురా నుండి మసీదు సోఫియా ఇక్బాల్ మినార్ ఖాదిర్‌పురా వరకు సిద్దిపేటలో ముతహెదా ముస్లిం మహజ్ ( జెఎసి) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు 2025 ద్వారా మసీదులు, మదర్సాలు, దర్గాలు, ఈద్గాలు మరియు శ్మశానవాటికలను తన ఆధీనంలోకి తీసుకోవడం ద్వారా ముస్లింల కేంద్రీకరణను తొలగించాలని కోరుకుంటోందని ఆయన అన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన ఊరేగింపులో, సిద్దిపేటలోని అన్ని మత సంస్థలు, సామాజిక సంస్థలు, అలాగే పౌరులు తమ తమ సంస్థల బ్యానర్లతో నల్ల రిబ్బన్లు కట్టి ఊరేగింపులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు భవిష్యత్తులో కూడా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిరసన ప్లకార్డులు విడుదల చేసారు .

## ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మకమైన విద్య



సిద్దిపేట పవర్ చేర్యాల ఏప్రిల్ 17 ప్రభుత్వ పాఠశాలలోనే శిక్షణ కలిగిన ఉపాధ్యాయులచే గుణాత్మకమైన విద్య అందుతుందని మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, ఎంఈ ఓ రచ్చ కిష్టయ్య అన్నారు. మండలంలోని నాగపురి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిన్నింటి మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముందస్తుబడి బాట కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కలిగి ఉన్నాయని డిజిటల్ బోధన గుణాత్మకమైన బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఆంగ్ల బోధన, పౌష్టికాహారం అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. శిక్షణ పొంది ఉన్నతమైన చదువులు చదివిన ఉపాధ్యాయులచే చక్కటి బోధన అందుతుందని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. క్రీడలతో పాటు క్రమశిక్షణ సంస్కృతి సంప్రదాయాలు ప్రభుత్వ పాఠశాలలోనే అందుతాయన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కడవేర్గు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రశేఖర రావు, నాగపురి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐలయ్య, ఏపీసీ చైర్పర్సన్ శోభ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భవాని, బాల్ రెడ్డి, సంపత్ , శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## నింగి నేల.. జీవన గీతం

నా కలలు ఆకాశంలో విహరిస్తుంటాయి
ఆలోచనలు, ఆచరణ భూమ్మీద కురిసే మేఘాలు
మట్టిలో నిలదొక్కుకోవడం
మట్టి నుంచి బంగారు పంటలు పండించడం
మట్టి మనుషుల మమతల బంధంతో నిలవడం
కలలు సాకారం చేసుకోవడమే

బాల్యాన్ని పతంగి చేసి గాల్లో ఎగరేస్తాం
తెగిపోయి పల్టీలు కొట్టినా తెగదు భూమి బంధం
తిరిగి ఎగరాలన్న ఆశ మాత్రం చావదు
యవ్వనం ఎగిరే రెక్కల విమానం
విదేశాల డాలర్ లెక్కలు వలసలు
గ్రహాంతర యానం చేసినా
తిరిగి భూమ్మీద మెతుకులు లెక్క పెట్టాల్సిందే
అనుభవాల వృద్ధాప్యాన్ని తిన్న అరిటాకు చేసి
చెత్తకుప్ప వైపు విసిరేస్తారు చాలామంది

కోరిక ఎంత బలంగా ఉన్నా నింగిని ముద్దాడలేం
నేల నుంచి నింగికి వారధి కట్టలేం
ఎన్నంతస్తుల ఆకాశ హర్మ్యాలు కట్టుకున్నా
బతకాల్సింది భూమ్మీద గింజలతోనే

నింగి నేల మన జీవన గీతం
గాలి, వెలుతురు, చీకటి, అగ్ని, జలాలు
మన చేతుల్లో ఉన్నాయనుకునే గాలి బుడగలు
మన జీవితమే వాటి
చేతుల్లో
వాటి చేతల్లో అన్నది
తిరుగులేని సత్యం



కొమురవెల్లి అంజయ్య
సిద్దిపేట సీనియర్ జర్నలిస్ట్